క్లుప్తంగా

అక్రమంగా మట్టి తరలింపు



శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ పెద్ద గుట్టను జేసీబీలతో తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో వీణవంక మండలంతో పాటు ఇతర గ్రామాలకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రానికి శివారులో కాచాపూర్ పెద్దగుట్ట ఉండడంతో శంకరపట్నం రెవెన్యూ అధికారులు రారన్న ధీమాతో అనుమతి లేకుండా మట్టి దందా కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్ల సాకుతో వ్యాపార సంస్థలకు తరలిస్తున్నారని ఆరోపణలు, ఇప్పటికైనా అక్రమ మట్టి తరలింపుపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏడీఏకు వినతి



ఏడీఏకు వినతిపత్రం ఇస్తున్న వ్యాపారులు

శంకరపట్నం: డిస్ట్రిబ్యూటరీ కంపెనీలు యూరియా, డీఏపీని ఎమ్మార్పీ కంటే ఎక్కువకు సరఫరా చేస్తున్నాయని మానకొండూర్ ఏడీఏ శ్రీధర్‌కు శంకరపట్నం ఫర్టిలైజర్స్ వ్యాపారులు శుక్రవారం వినతిపత్రం అందించారు. యూరియా, డీఏపీకి ఆర్గానిక్ ప్రొడక్ట్స్ లింక్ పెట్టి సరఫరా చేయడంతో రైతులకు ఎరువులు లింక్ పెట్టాల్సి వస్తోందన్నారు. రవాణా, హమాలీ అదనపు భారం పడుతుందని, ఎమ్మార్పీకే ఎరువులు సరఫరా చేయించాలని వ్యాపారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్,వ్యాపారులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో అధికారులు

సైదాపూర్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు అర్జించవచ్చని హార్టికల్చర్ అధికారి మంజువాణి అన్నారు. శుక్రవారం వెన్కెపల్లిలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మొక్కలు నాటారు. అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని, దీని వల్ల రైతుకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డు ఆఫీసర్ సూర్య, రైతులు పాల్గొన్నారు.

'యువ వేదిక'



మాట్లాడుతున్న కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి

కొత్తపల్లి: గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు 'యువ వేదిక' దోహదపడుతుందని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ సూర్యనగర్‌లోని అల్ఫోర్స్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో వీ హబ్ ఫౌండేషన్, అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త సహకారంతో గ్రాస్ రూట్ యువ ఇన్నోవేషన్ ప్రోగ్రాంలో భాగంగా యువ వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీ హబ్ యువ వేదిక ప్రాజెక్టు మేనేజర్ అలీ తాజ్ మాట్లాడుతూ ఒక ప్రాజెక్టు ఆలోచన, జీవితాన్ని మార్చగలదని, విద్యార్థుల ఆలోచనలకు తాము వి హబ్ ద్వారా కార్యాచరణ మద్దతులను అందిస్తామని అన్నారు. వారి ఆవిష్కరణలకు అవసరమైన మార్గనిర్దేశం, మెంటరింగ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు పొందే అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. టాస్క్ రీజినల్ కోఆర్డినేటర్ గంగా ప్రసాద్, వి హబ్ ఫౌండేషన్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్‌పర్మెంట్ ప్రాజెక్టు బృందం మేనేజర్లు రేఖా మేఘన, సౌమ్య, స్వాతి, గురు ప్రసన్న, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలువలు నిర్మించాలి

జమ్మికుంట: హౌజింగ్‌బోర్డు, అంబేడ్కర్ కాలనీ, రామన్నపల్లి, కృష్ణకాలనీలోని వరద ముంపు ప్రాంతాలు అభివృద్ధి నోచుకోవడం లేదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆరోపించారు. పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి మున్సిపల్ కార్యాలయంకు పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

జమ్మికుంట టౌన్ ఎస్సైగా సతీశ్

జమ్మికుంట: జమ్మికుంట టౌన్ ఎస్ఐగా సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట ఎస్ఐగా పోస్టింగ్ తీసుకున్నందుకు టౌన్ సీఐ రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రమాదకరంగా బేతిగల్–కనపర్తి రోడ్డు

వీణవంక: ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం..అధికారుల అలసత్వం వల్ల మండలంలోని బేతిగల్–కనపర్తి గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపై నడలేదని దుస్థితి నెలకొంది. బేతిగల్ గ్రామస్తులు నిత్యం మండల కేంద్రానికి కనపర్తి మీదుగా వెళ్లుతుంటారు. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మూడు చోట్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రాత్రిపూట ప్రయాణం చేయడానికి జనం జంకుతున్నారు. ఇటీవల మానకొండూరు మండలానికి చెందిన దంపతులు బైక్‌పై కనపర్తికి వెళ్తుండగా అదుపు తప్పి గుంతలో పడటంతో గాయాలపాలయ్యారు. రైతులు పొలాల వద్దకు పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదకరంగా ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు మరమ్మతు పనులు చేయించాలని కోరుతున్నారు.



గాగిరెడ్డిపల్లిలో గుంతలు తీస్తున్న కూలీలు (ఫైల్)



బొమ్మనపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో మధుసూదన్(ఫైల్)

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

చిగురుమామిడి: వనమహోత్సవంలో భాగంగా మండలంలో మొక్కలు నాటేందుకు అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. ఈజీఎస్ కింద గ్రామానికో నర్సరీ ఉంది. ఒక్కో నర్సరీలో పదివేల చొప్పున 1.70 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత సీజన్‌లో పెంచిన మొక్కలు 50 వేల వరకు ఉన్నాయి. జూలై చివరి వరకు 42 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంపీడీవో మధుసూదన్ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఇంటికో మొక్క చొప్పున 70 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 22 వేల గుంతలను ఈజీఎస్ కూలీలతో తవ్వించారు. మరో 20 వేల గుంతలను తీయాల్సి ఉంది. ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటిన కూలీలకు రూ.53 చెల్లిస్తుండగా రోడ్ల పక్కన నాటే మొక్కలకు రూ.120 చెల్లించనున్నామని అధికారులు తెలిపారు. అన్ని గ్రామాల కూలీలు వనమహోత్సవంలో పాల్గొంటున్నారు. చిన్న గ్రామాల్లో 10 నుంచి 15 మంది, పెద్ద గ్రామాల్లో 15–20 మంది కూలీలు పాల్గొంటున్నారని ఏపీవో రవిరాజు తెలిపారు.





రామడుగు: బోనాల వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

పాఠశాలల్లో బోనాల వేడుకలు

చొప్పదండి: పట్టణంలోని పలు పాఠశాలల్లో ముందస్తు బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. టీచర్లు బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు.

రామడుగు: రామడుగు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు బోనాల వేడుక ఘనంగా నిర్వహించారు. నెత్తిన బోనాలతో పాఠశాల ఆవరణలో సందడి చేశారు. దేవతామూర్తులకు నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్‌లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం మెహిందీ, తొలిఏకాదశి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

గోరింటాకు ఉత్సవం

చొప్పదండి: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. మహిళలు లలితా సహస్ర పారాయణం చేశారు. ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు ఉత్సవంతో ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో దండె లింగన్న, దూస రాము, పిట్టల లచ్చయ్య, లావణ్య, రమాదేవి, జమున, పద్మావతి, లత, అరుణ, స్వతంత్ర భారతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మెహిందీ వేడుకలో విద్యార్థులు



చొప్పదండి: పూజలు చేస్తున్న మహిళలు



సాక్షి స్పందన

చిగురుమామిడి:మండలంలోని గాగిరెడ్డిపల్లి, బరిగెలపల్లె గ్రామాల్లో శుక్రవారం బోరుబావులకు అధికారులు కొత్త మోటార్లను బిగించి మినీ ట్యాంకుల్లోకి నీటిని తరలించారు. 'తాగునీటి కోసం అవస్థలు' అనే కథనం ఈ నెల 3న 'సాక్షి'లో ప్రచురితమైంది. స్పందించిన అధికారులు రెండు బోరుబావులకు మోటార్లు ఏర్పాటు చేశారు. మిగిలిన రెండింటికి చేతిపంపులను ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్ తెలిపారు. సమస్య పరిష్కారమైనందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

మహిళలకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్: మహిళలు ఆరు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మండలంలోని రేణికుంట రైతు వేదికలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శుక్రవారం సభ'లో మహిళల ఆరోగ్యం, విద్య, సాధికారతపై కీలక సూచనలు చేశారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల చదువు మధ్యలో ఆగితే ఓపెన్ టెన్త్, ఇంటర్ పూర్తి చేయాలన్నారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనను పెంపొందిస్తుంది. అనంతరం రేణికుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ఇంగ్లిష్ పాఠాలు చదివించారు. ఉపాధ్యాయులు సులభ బోధనా పద్ధతులు అవలంబించాలని, గ్రామస్తులు పిల్లలను అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, జూలై సిలబస్‌ను పరిశీలించారు. ఖాళీ భవనాలను అంగన్వాడీ సేవలకు వినియోగించాలని, శుక్రవారం సభ ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. అనంతరం పోషకాహార స్టాల్ సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, సీడీపీవో శ్రీమతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

ఇందిరమ్మ ఇళ్లపై ప్రశ్నిస్తే కేసులు



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వీణవంక: ఇందిరమ్మ ఇళ్లపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇళ్లు నిర్మించుకొమ్మని చెప్పి ప్రొసీడింగ్స్ రద్దు చేయడమేంటని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ములుగు జిల్లాలో ఓ యువకుడు ఇందిరమ్మ ఇళ్లపై ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలంలోని పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. ఘన్ముక్కుల మోడల్ స్కూల్ వద్ద బస్సు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులను ఎమ్మెల్యే పలకరించారు. బస్సు ఆలస్యంగా వస్తుందని చెప్పడంతో డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాడ సాధవరెడ్డి, ముసిపట్ల తిరుపతిరెడ్డి, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చేర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, కట్కూరి మధుసూదన్‌రెడ్డి, రాపర్తి అఖిల్‌గౌడ్, గొట్టిముక్కుల రాజేశ్వర్‌రావు, సిలివేరు విజయ్, పొన్నాల రాజేశ్, ఉన్నారు.

అధికారుల పొలంబాట

గంగాధర: మండలంలోని ఆచంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధి గర్శకుర్తి గ్రామంలో విద్యుత్ అధికారులు శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. టెక్నికల్ డీఈ ఉపేందర్, గంగాధర సబ్‌డివిజన్ ఏడీఈ సత్యనారాయణరెడ్డి, ఏఈ రామ్మోహన్ రైతులతో కలిసి పంటపొలాల్లో పర్యటించారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయొద్దని సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలపై సిబ్బంది స్పందించకుంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ నారాయణ, లైన్‌మెన్ శంకర్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సమన్వయంతో స్వచ్ఛ హుజూరాబాద్



మాట్లాడుతున్న బోనగిరి శ్రీనివాస్

హుజూరాబాద్ : అందరి సమన్వయంతోనే స్వచ్ఛత హుజూరాబాద్ సాధ్యమవుతుందని సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ బోనగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

- **హాకీ క్రీడాకారుల ఎంపిక**

హుజూరాబాద్: సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్‌లో 6న జాతీయ జూనియర్ బాల, బాలికల సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ క్రీడాకారులు, జిల్లా ఇంచార్జి సెక్రెటరీ మహమ్మద్ తారిఖ్‌అలీ, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్‌లు తెలిపారు. ఆసక్తి కలిగిన జూనియర్ హాకీ క్రీడాకారులు కరీంనగర్‌లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు క్రీడకారులు 7075667465, 9949029440 ఫోన్ నంబర్లు సంప్రదించాలని వారు కోరారు.

- **రాష్ట్రస్థాయి ట్రైథెలీన్ పోటీలకు ఎంపిక**

కరీంనగర్‌స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి ట్రైథెలీన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అథ్లెటిక్ సంఘం అధ్యక్షుడు మహిపాల్ తెలిపారు. అకిరా నందన్, ఫజియాన్, హర్షిత్, సిద్దార్థ, నురియాన్, తరీశ్, విశ్వక్సేన్, ఆరాధ్య, శ్రీహర్ష, తేజ,సుమంత్, మనోహర్, సాయియువన్, సయ్యద్ అబ్దుల్ రహమతుల్లా, విశేష, వైశాలి, సన్విక శ్రీ, ధరణిరెడ్డి, సుకీర్తి 6న ఉదయం 6 గంటలకు రిపోర్టు చేయాలన్నారు.

- **అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన**

హుజూరాబాద్: పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో శుక్రవారం హుజూరాబాద్ ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

చొప్పదండి: అగ్ని ప్రమదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అగ్నిమాపకశాఖ అధికారులు అవగాహన కల్పించారు. మంటలు ఆర్పే విధానం, తదితర అంశాలను వివరించారు.

- **బీఎల్‌వోలకు శిక్షణ**

శంకరపట్నం: మండలంలోని బీఎల్‌వోలకు ఓటరు జాబితా, తదితర అంశాలపై శుక్రవారం ట్రైనర్ కొండాల్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు.

చిగురుమామిడి: మండలంలోని బీఎల్‌వోలకు ఓటరు నమోదుపై తహసీల్దార్ ఎం రమేశ్ శుక్రవారం చిగురుమామిడి రైతువేదికలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

- **రైతు నమోదు**

సైదాపూర్: వ్యవసాయశాఖ ద్వారా రైతుకు 11 నంబర్లతో గుర్తింపు కార్డు అందించేందుకు రైతు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని గొడిశాల క్లస్టర్ ఏఈవో తిరుపతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

తిమ్మాపూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతుల నమోదు తప్పనిసరి అని తిమ్మాపూర్ రైతు వేదిక వద్ద రైతులు పీఎం కిసాన్ నమోదును సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి పూర్ణచందర్ కోరారు.

- **సెల్‌ఫోన్ అప్పగింత**

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి కవిత నెల రోజుల క్రితం సెల్‌ఫోన్ పోయింది. పోలీసులను సంప్రదించగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ స్వాధీనం చేసుకొని శుక్రవారం బాధితురాలికి అందజేశారు.

సంక్షిప్త వార్తలు

- **మొక్కలు నాటిన బీజేపీ నాయకులు**

రామడుగు: రుద్రారం రామాలయం ఆవరణలో డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లో భాగంగా బీజేపీ నాయకులు మొక్కలు నాటారు.

- **కారోబార్ల సంఘం కార్యవర్గం**

వీణవంక: మండలంలోని గ్రామ పంచాయతీల కారోబారుల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

- **ముందస్తు అరెస్టు**

వీణవంక: నిరుద్యోగి–చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్ వర్మను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న సీఎం విద్యార్థుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు.

గన్నేరువరం: నిరుద్యోగుల నిరసనలో భాగంగా మండలంలోని బీఆర్ఎస్వీ నాయకులు టేకు అనిల్, పాలేపు అజయ్, సిరిగిరి తిరుపతిని శుక్రవారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

- **క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ**

హుజూరాబాద్ : పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో క్షయ వ్యాధి గ్రస్తులకు శుక్రవారం జిల్లా టీబీ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి కిట్లు పంపిణీ చేశారు.

- **నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన**

వీణవంక: మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ వనమాల సాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ తెలిపారు. జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

- **వెదిరలో శుక్రవారం సభ**

రామడుగు: మండలంలోని వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. వైద్య సిబ్బంది మహిళలకు రక్త పరీక్షలను చేశారు. అనంతరం మెహింది కార్యక్రమం నిర్వహించారు.

శంకరపట్నం: మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు నిర్వహించారు. పరిశుభ్రతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, అరుణ అవగాహన కల్పించారు.

- **సహకార సంఘాలపై అవగాహన**

గంగాధర: గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగాధర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సహకార సంఘాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

జమ్మికుంట: రైతులకు సహకారం సంఘాలు ఎంతో మేలు చేస్తున్నాయని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులకు పీఏసీఎస్ చైర్మన్ సంపత్, రాష్ట్ర సహకార సంఘాల మాజీ చైర్మన్ రాజేశ్వర్‌రావు తెలిపారు.

చొప్పదండి: సహకార సంఘాల ద్వారా దేశ వ్యాప్తంగా రైతులకు కీలకమైన సేవలు అందుతున్నాయని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ హైట్రిక్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సహకార రంగంపై అవగాహన సమావేశం నిర్వహించారు.

- **చికిత్స పొందుతూ యువకుడు మృతి**

మంచిర్యాలక్రైం: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడలో నివాసం ఉంటున్న కాంపెల్లి శ్రీనివాస్(33) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రానికి చెందిన కాంపెల్లి శ్రీనివాస్ కూలీ పని చేస్తూ మంచిర్యాల హమాలీవాడలో ఉంటున్నాడు. అంతుచిక్కని వ్యాధి బారిన పడ్డానని ఈ నెల 2న పురుగుమందు తాగాడు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చనిపోయాడు. మృతదేహం కోసం ఎవరూ రాకపోవడంతో మున్సిపల్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

- **రోడ్డు పనులను అడ్డుకున్న రైతు**

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో పరిహారం రాలేదని సిద్దారి రాజేశ్వర్‌రావు అనే రైతు శుక్రవారం ఎన్‌హెచ్‌ఏ (563) రోడ్డు నిర్మాణ పనులను అడుకున్నారు. పొలం, వ్యవసాయబావి రోడ్డు నిర్మాణంలో పోతుంది. సమాచారం అందుకున్న తహసీల్దార్ సురేఖ, ఎస్సై శేఖర్‌రెడ్డి రైతుతో మాట్లాడారు.ఆర్డీవో కార్యాలయంలో పరిహారం చెక్కు తీసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శమూర్తి



నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరి, అధికారులు

రామడుగు: యువత స్ఫూర్తి ప్రదాత, ఆదర్శమూర్తి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తహసీల్దార్ రాజేశ్వరి సూచించారు. శుక్రవారం వివేకానంద వర్ధంతి పురస్కరించుకొనిమండలంలోని వెదిర వివేకానంద చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీడీవో రాజేశ్వరీ, ఎస్సై రాజు, ఎంఈవో వేణుకుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి, బీజేపీ మండల అధ్యక్షులు మోడీ రవీందర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు మేకల ప్రభాకర్‌యాదవ్, నాగుల రాజశేఖర్‌గౌడ్, నేరెల్ల ఆంజనేయులుగౌడ్, అమిరిశెట్టి భూంరెడ్డి, కొలిపాక కమలాకర్, పన్యాల అశోక్‌రెడ్డి, శంకర్, నరేష్, మనీష్, రాజు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి



గన్నేరువరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి

గన్నేరువరం: మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు సందవేని ప్రశాంత్, జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీల ఎల్లయ్య, బాలయ్య, వేణు, ప్రశాంత్, నర్సయ్య, కనకయ్య, నర్సయ్య, మల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.